
సాక్షి మంచిర్యాల

శనివారం । 23 । ఆగస్టు । 2025

విఘ్నేశ్వరాయా..

నవరాత్రోత్సవాలకు వినాయక ప్రతిమలు విభిన్న రూపాల్లో ముస్తాబవుతున్నాయి. మంచిర్యాలలో ఒక అడుగు నుంచి 12అడుగుల ఎత్తున్న విగ్రహాలనూ తయారు చేస్తున్నారు.



8లో▸



నేటి నుంచి క్రీడా సంబురం

రెబ్బెన మండలం గోలేటిలో రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు హాజరు కానున్నారు.

8లో▸

గరిష్టం/కనిష్టం
32.0 /26.0

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఈదురు గాలులు బలంగా వీస్తాయి. ఉక్కపోతగా ఉంటుంది.

న్యూస్‌రీల్

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

- బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్



రక్తదాతలతో సబ్ కలెక్టర్ మనోజ్

బెల్లంపల్లిరూరల్: ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని సబ్ కలెక్టర్ ఐఈఎస్ఎస్‌డీ మనోజ్ అన్నారు. శుక్రవారం రాజాయోగిని దాదా ప్రకాష్ మణీజీ 18వ జయంతిని పురస్కరించుకుని బెల్లంపల్లి బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదాతలకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రక్తనిధి కేంద్రం ఇంచార్జి మధుసూదన్‌రెడ్డి, కేంద్రం నిర్వాహకులు బీకే పద్మ, బీకే కైవల్య, వైద్యులు మధుకర్‌నాయక్, జుబేర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బాధ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

30న రక్షణ వారోత్సవాల బహుమతి ప్రదానం



మాట్లాడుతున్న జీఎం ఎం.శ్రీనివాస్

శ్రీరాంపూర్: ఈ నెల 30న ప్రగతి మైదానంలో 55వ రక్షణ వారోత్సవాల బహుమతి ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు శ్రీరాంపూర్ జీఎం ఎం.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2024లో కంపెనీ వ్యాప్తంగా నిర్వహించిన రక్షణ వారోత్సవాల్లో ప్రతిభ కనబర్చిన గనులు, డిపార్టుమెంట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా డీజీఎంఎస్ ఉత్పల్ తా, సింగరేణి సీఎండీ బలరాం తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ నెల 31న శ్రీరాంపూర్‌లోని ఇల్లందు క్లబ్‌లో సింగరేణి స్థాయి సేఫ్టీ ట్రైపార్టియేట్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన ఏరియాలోని కార్మిక సంఘాల నేతలతో సేఫ్టీ బహుమతుల ప్రదానోత్సవంపై చర్చించారు. సమావేశాల్లో ఏరియా ఎస్వోటు జీఎం యన్.సత్యనారాయణ, డీవైపీఎం రాజేశ్వర్, సీనియర్ పీఓ కాంతారావు, యూనియన్ల నాయకులు బాజీసైదా(ఏఐటీయూసీ), జే.శంకర్‌రావు(ఐఎన్టీయూసీ), గుల్లా బాలాజీ(సీఐటీయూ), బండి రమేశ్(టీబీజీకేఎస్), నాతాడి శ్రీధర్‌రెడ్డి(బీఎంఎస్) పాల్గొన్నారు.

పాల సేకరణకు కృషి చేయాలి



సిబ్బందితో మాట్లాడుతున్న చైర్మన్ అమిత్‌రెడ్డి

లక్సెట్టిపేట: విజయ పాల డెయిరీ సిబ్బంది పాల సేకరణకు కృషి చేయాలని తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని తెలంగాణ విజయ పాల డెయిరీని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రైతులు, పశువులకు బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం డెయిరీలోని పరికరాలు, రికార్డులు, ప్యాకింగ్ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జీఎం(పీఅండ్ఐ) మధుసూదన్ రావు, డీడీ నందకుమారి, మేనేజర్ డి.నవీన్, డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

సులభ పద్ధతిలో బోధన

మంచిర్యాలరూరల్(హాజీపూర్): విద్యార్థులకు సులభమైన పద్ధతిలో తక్కువ ఖర్చుతో బోధనకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టీఎల్ఎం) ఎంతో దోహద పడుతుందని డీఈవో యాదయ్య, అన్నారు. శుక్రవారం హాజీపూర్ మండలం సబ్బేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎల్ఎం మేళాను ప్రారంభించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. హాజీపూర్ తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్‌పాండే, ఎంఈఓ తిరుపతిరెడ్డి, జిల్లా సెక్టోరియల్ అధికారులు చౌదరి, సత్యనారాయణమూర్తి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా నిర్మూలించాలి

మంచిర్యాలఅర్బన్: మానవ అక్రమ రవాణా నిర్మూలించాలని డీఈవో యాదయ్య అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలనపై శిక్షణ శుక్రవారం ముగిసింది. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ చట్టాలపై వివరించారు. కోర్సు కో–ఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి స్కూల్ అసిస్టెంట్ టీచర్లు పాల్గొన్నారు.

నైపుణ్యం.. ఉద్యోగం లేదు..!

▶ గత నెలలో కలెక్టరేట్ ప్రాంగణంలో జాబ్‌మేళా నిర్వహించారు. మేళాకు 330మంది నిరుద్యోగులు హాజరయ్యారు. వీరిలో 120మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా.. చివరికి 12మంది మాత్రమే ఉద్యోగాల్లో చేరారు.

▶ శుక్రవారం జిల్లాలోనే ఉద్యోగాలు చేసేలా ఓ జాబ్‌మేళా నిర్వహించారు. ఓ కంపెనీ వందమందికి ఉద్యోగావకాశాలు కల్పించింది. మొత్తం 75మంది హాజరు కాగా, వీరిలో 27మంది ప్రాథమిక పరీక్షలు ఉత్తీర్ణులయ్యారు. మరో దశలో తుది ఎంపిక చేయనున్నారు.



గత నెలలో కలెక్టరేట్‌లో జాబ్‌మేళాకు హాజరైన నిరుద్యోగులు

- విద్యావంతుల్లో కొరవడిన స్కిల్స్
- జాబ్‌మేళాల్లో ఎంపికయ్యేది కొందరే
- ఉద్యోగాలు నచ్చక చేరని వారే ఎక్కువ
- జిల్లా నిరుద్యోగ యువత భిన్న స్థితి

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల: అవకాశాలు లేక ఓ వైపు.. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేని పరిస్థితి మరోవైపు.. ఇలా జిల్లా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన విచిత్రంగా మారింది. జిల్లాలో వేలాది మంది యువత డిప్లొమా, డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఇతర వృత్తివిద్య కోర్సులు చేసి ఉన్నారు. కానీ చాలామందికి కొలువులు కుదరక నిరుద్యోగులుగానే ఉన్నారు. చదివే సమయంలో కొందరు మాత్రమే క్యాంపస్ ప్లేస్‌మెంట్లతో ఉద్యోగంలో చేరుతున్నారు. చాలామంది నచ్చిన ఉద్యోగం రాలేదనో, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలోనో వెనుకబడి పోతున్నారు. ఇక కొందరు సర్కారు కొలువుల కోసం ఏళ్లుగా పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాల యువతీ, యువకులకు నిర్ణీత వయస్సులో ఉద్యోగం లేక సతమతం అవుతున్నారు.

జాబ్‌మేళాల్లో భిన్న పరిస్థితి

జిల్లాలో రెండు మూడు నెలలకోసారి జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నారు. వందలాది మంది యువతీ, యువకులు హాజరవుతున్నారు. కనీసం రూ.8వేల నుంచి నుంచి రూ.30వేల వరకు వేతనాలు చెల్లించే కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయి. కానీ అభ్యర్థుల్లో తగిన నైపుణ్యాలు లేకపోవడమే ప్రధాన లోపంగా మారింది. నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్న యువత కంపెనీల నిర్వాహకులు నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడం లేదు. ప్రాథమిక స్థాయిలో ఇంగ్లిషు, కంప్యూటర్, భాషా పరిజ్ఞానం, ఆయా సబ్జెక్టులపై కనీస అవగాహన లేక చాలామంది ఉద్యోగార్హత సాధించడం లేదు. మరోవైపు ఎంపికైనా కూడా వేతనం తక్కువ, హైదరాబాద్ నగరం దూరభారమని ఉద్యోగాల్లో చేరడం లేదు.

'టాస్క్' ఆధ్వర్యంలో శిక్షణ

ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్‌మెంట్(టాస్క్) ఏర్పాటు చేసింది. ఉచితంగా శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంచేలా కలెక్టరేట్‌లో ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 30రోజుల్లో కంప్యూటర్ నాలెడ్జ్, సీ, సీ++, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్, ఇంటర్‌వ్యూ, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పి ఉద్యోగాలకు ఎంపికయ్యేలా తర్ఫీదు ఇస్తున్నారు. మొదటి బ్యాచ్ 40మంది వరకు శిక్షణ పూర్తయింది. రెండో బ్యాచ్ కొనసాగుతోంది. అయితే మొదటి బ్యాచ్‌లో సగం మంది కూడా ఉద్యోగాలకు ఎంపిక కాలేదు.

నిలబెట్టేది నైపుణ్యమే

కృత్రిమ మేధ, రోబోటిక్ టెక్నాలజీ యుగంలో కాలంతో పోటీ పడితేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కే అవకాశం ఉంది. నైపుణ్యాలు లేకపోతే కొలువులు కుదరడం కష్టమని నిపుణులు చెబుతున్నారు. మారుతున్న సాంకేతికత, కంపెనీల అర్హతలకు అనుగుణంగా స్కిల్స్ పెంచుకోకపోతే భవిష్యత్‌లో ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయని హెచ్చరిస్తున్నారు. మారుమూల ప్రాంత తెలుగు మీడియం నిరుద్యోగులు సగటు విద్యాప్రమాణాలతో ఉన్నప్పటికీ శక్తి సామర్థ్యాలు పెంచుకోవాలని సూచిస్తున్నారు.

స్కిల్స్ పెంచుకోవాలి



జిల్లాలో చాలామంది యువతకు తగిన నైపుణ్యాలు లేక ఉద్యోగాలకు ఎంపిక కావడం లేదు. నిరుద్యోగులు తమ స్కిల్స్‌ను పెంచుకోవాలి. టాస్క్ ఆధ్వర్యంలో యువతకు శిక్షణ ఇస్తూ నైపుణ్యాలు పెంచేలా కృషి చేస్తున్నాం.

– ఏ.రవిక్రిష్ణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి

కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు



కోటపల్లి: వరద నీటిలో మునిగి దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న మంత్రి వివేక్

- పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- మంత్రి వివేక్‌వెంకటస్వామి
- నీటమునిగిన పంటల పరిశీలన

కోటపల్లి/చెన్నూర్‌రూరల్: కాళేశ్వరం ప్రాజెక్టు కమీషన్ల కోసమే నిర్మించారని, ఏటేటా పంటలు నీటమునిగి రైతులు నష్టపోతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి విమర్శించారు. శుక్రవారం ఆయన కోటపల్లి మండలం దేవులవాడ, రాంపూర్, చెన్నూర్ మండలం సుందరశాల గ్రామాల్లో నీటమునిగిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కాళేశ్వరం నిర్మాణం తర్వాత కోటపల్లి మండలం బబ్బురుచెల్క, రాంపూర్, దేవులవాడ, వెంచపల్లి ప్రాంతాల్లో బ్యాక్ వాటర్‌తో పంటలు మునిగి నష్టపోతున్నారని తెలిపారు. కోటపల్లి, చెన్నూర్ మండలాల్లో పంటల నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, పరిహారం అందేలా చూస్తానని హామీనిచ్చారు. అనంతరం దేవులవాడ గ్రామంలో రూ.15లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, సెంట్రల్‌లైటింగ్ పనులు, కొల్లూరు గ్రామంలో అంగన్‌వాడీ పనులు, చెన్నూర్ మండలం లంబాడిపల్లి గ్రామంలో అభివృద్ధి పనుల జాతర ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ కుమార్ దీపక్, డీపీవో వెంకటేశ్వర్‌రావు, మిషన్ భగీరథ డీఈ విద్యాసాగర్ రావు, ఎంపీడీవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష ఉద్యోగాలు కల్పిస్తాం..

జైపూర్/భీమారం: సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటుతోపాటు ప్రభుత్వ శాఖల్లో రాబోయే రోజుల్లో లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని మంత్రి వివేక్‌వెంకటస్వామి తెలిపారు. పనుల జాతరలో భాగంగా శుక్రవారం జైపూర్‌లో ప్రభుత్వ ఆస్పత్రి వద్ద రూ.3లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్, భీమారం మండల కేంద్రంలో రూ.20లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి మంత్రి వివేక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జైపూర్‌లో 800మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంటు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, కొత్త ప్లాంటులో స్థానికులు ఐదు వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మందమర్రిలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడుతోందని తెలిపారు. మణుగూరులో జరిగిన ఘటనలో చెరువులో పడి మృతిచెందిన సింగరేణి కార్మికుడు శ్రీనివాస్ కుటుంబాన్ని జైపూర్‌లో మంత్రి పరామర్శించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పాడేటి రవి, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఎంపీడీవో మధుసూదన్, తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

5.5కిలోల బంగారం, రూ.1.07కోట్లు మాయం?

- చెన్నూర్ ఎస్‌బీఐలో కుంభకోణం
- రెండ్రోజులుగా సాగుతున్న విచారణ
- క్యాషియర్‌తోపాటు మరికొందరు అధికారుల హస్తం
- ఏడాదిగా కొనసాగుతున్న వ్యవహారం

చెన్నూర్: చెన్నూర్‌లోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) బ్రాంచ్–2లో రూ.1.07కోట్ల నగదు, సుమారు రూ.12.50 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు(ఐదున్నర కిలోలు) మాయమైనట్లు తెలుస్తోంది. ఇందులో బ్యాంకు క్యాషియర్ నరిగే రవీందర్‌తోపాటు కొందరు బ్యాంకు అధికారుల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. నగలు, నగదు మాయంపై రెండ్రోజులుగా బ్యాంకు ఉన్నతాధికారులతో కలిసి పోలీసుల విచారణ సాగుతోంది. ఇంత పెద్దమొత్తంలో నగదు, ఆభరణాలు మాయం చేయడం ఒక్కరితో సాధ్యమయ్యే పని కాదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. త్రైమాసిక, వార్షిక ఆడిట్‌లోనూ మోసాలు బయటకు రాకుండా ఖాతాదారుల ఆభరణాలను మాయం చేశారంటే పక్కా పథకం ప్రకారమే వ్యవహారం నడిపారని భావిస్తున్నారు. బ్యాంకులో సాగుతున్న విచారణను శుక్రవారం మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పరిశీలించారు. బ్యాంకు వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ దేవేందర్‌రావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. విచారణ సాగుతోందని, బ్యాంకు ఉన్నతాధికారులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఏసీపీ, సీఐ తెలిపారు.



ఆందోళన చేస్తున్న ఖాతాదారులు

నమ్మకంగా ఉంటూ..

క్యాషియర్ నరిగే రవీందర్ ఖాతాదారులకు మెరుగైన సేవలందించడంతోపాటు సత్సంబంధాలు కలిగి ఉన్నాడు. తనకు పరిచయం ఉన్న ఖాతాదారుల వద్ద సైతం రూ.లక్షల్లో తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎలాంటి ఆధారాలు లేకుండా డబ్బులు ఇచ్చిన వారు తల పట్టుకుంటున్నట్లు సమాచారం. పలువురి వద్ద రూ.10లక్షలకు పైగా చేబదులు తీసుకున్నట్లు తెలిసింది.

ఖాతాదారుల ఆందోళన

బంగారం, నగదు మాయం విషయం తెలుసుకున్న ఖాతాదారులు శుక్రవారం బ్యాంకు ఎదుట ఆందోళన చేపట్టారు. బ్యాంకులో సొమ్ము భద్రంగా ఉంటుందనే భరోసాతో ఉండగా శఠగోపం పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరాల నిమిత్తం బ్యాంక్‌లో బంగారం పెట్టి రుణం తీసుకుంటే సొత్తును బ్యాంకర్లే కాజేస్తే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఖాతాదారుల సొత్తుకు ఎలాంటి ధోకా ఉండదని, విచారణ పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని బ్యాంక్ అధికారులు తెలిపారు.

13న జాతీయ లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య



మాట్లాడుతున్న జిల్లా జడ్జి వీరయ్య

మంచిర్యాలక్రైం: వచ్చే నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ.వీరయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో శుక్రవారం న్యాయవాదుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 90రోజుల మధ్యవర్తిత్వం, మీడియేషన్ 2024 జూన్ ఒకటిన ప్రారంభించారని, అన్ని న్యాయస్థానాల్లో రాజీకి తగిన కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. ఇప్పటివరకు 41కేసులు మధ్యవర్తిత్వానికి పంపించినట్లు తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు చొరవ చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి రామ్‌మోహన్‌రెడ్డి, న్యాయవాదులు కొత్త సత్తయ్య, పులి రాజ మల్లు ఎం.రవీందర్, గంగయ్య, శైలజ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు నిర్మాణంలో జాప్యం

- యార్డు స్థలంలో వైద్య కళాశాల
- జిల్లా కేంద్రంలోని దుకాణ సముదాయంలో కార్యాలయం
- హాజీపూర్‌లో స్థలం ఎంపికైనా ఖరారు కాని వైనం



మంచిర్యాల మార్కెట్ కమిటీ కార్యాలయం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మంచిర్యాల మార్కెట్ యార్డు నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. ఎన్నో ఏళ్లుగా జిల్లా కేంద్రంలో ఉన్న మార్కెట్ యార్డును జిల్లా వైద్య కళాశాల ఆస్పత్రికి కేటాయించడంతో ప్రత్యామ్నాయంగా చేపట్టాల్సిన స్థల సేకరణ ఆలస్యమవుతోంది. మంచిర్యాల నియోజకవర్గంలోని మంచిర్యాల, హాజీపూర్, నస్పూర్, మందమర్రి ప్రాంతాల రైతులకు సౌకర్యార్థం మంచిర్యాల మార్కెట్ కమిటీ ఏర్పాటు చేశారు. ధాన్యం తదితర పంట ఉత్పత్తుల కొనుగోళ్లతో జిల్లాలోనే అధిక ఆదాయం కలిగిన మార్కెట్ కమిటీగా పేరొందింది. అలాంటి మార్కెట్ కమిటీకి శాశ్వత స్థల సేకరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గం దృష్టి సారిస్తే తప్ప యార్డు, కార్యాలయ ఏర్పాటుకు శాశ్వతంగా అడుగులు పడేలా లేవు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేట శివారు గోదావరి సమీపంలో జిల్లా స్థాయిలో గోదాముల నిర్మాణంతోపాటు మార్కెట్ యార్డు, మార్కెట్ కమిటీ కార్యాలయ ఏర్పాటుకు స్థలాన్ని ఎంపిక చేశారు. గ్రేడ్–1గా ఉన్న మార్కెట్ యార్డు స్థల సేకరణ విషయంలో ఐదేళ్లుగా ముందడుగు పడడం లేదు. అన్ని విధాలుగా ఉపయోగపడే యార్డు ఏర్పాటులో తాత్సారంపై రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. గుడిపేట శివారులో ఎంపిక చేసిన స్థలంపై అప్పటి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేశ్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, జిల్లా కలెక్టర్ ద్వారా గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పలు కారణాలతో కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ప్రత్యేక దృష్టి సారించి మార్కెట్ కమిటీకి అనువైన స్థలాన్ని సేకరించి రైతులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. స్పెషల్ కార్యదర్శి హోదాతో కూడిన మార్కెట్ కమిటీని మరో మార్కెట్ యార్డులో విలీనం చేస్తే ఈ ప్రాంత రైతులకు ఇబ్బందులు తప్పవని అంటున్నారు.

కొత్త రేషన్‌కార్డులకూ బియ్యం

- వచ్చే నెల నుంచి పంపిణీ
- పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు



బియ్యం తీసుకుంటున్న వినియోగదారులు(ఫైల్)

దండేపల్లి: జిల్లాలో కొత్తగా రేషన్‌కార్డులు పొందిన వారికి వచ్చే నెల నుంచి బియ్యం పంపిణీకి పౌరసరఫరాల శాఖ సన్నద్ధమవుతోంది. మూడు నెలలుగా ప్రభుత్వం రేషన్‌కార్డుల జారీ, కార్డుల్లో పేర్ల చేర్పులు కార్యక్రమం చేపట్టింది. జిల్లాలో 423 రేషన్ దుకాణాలు ఉండగా.. 2,20,055 మంది కార్డుదారులు ఉన్నారు. ఆగస్టు 15లోపు కొత్తగా 24,543మంది రేషన్‌కార్డులు పొందారు. వీరితోపాటు ఉన్న కార్డుల్లో 54,180మంది సభ్యులు చేరారు. పాతవారితోపాటు కొత్తకార్డుదారులకూ సెప్టెంబర్‌లో బియ్యం పంపిణీకి పౌరసరఫరాల శాఖ చర్యలు చేపట్టింది.

పెరగనున్న కోటా..

గోదాముల్లో ఉన్న బియ్యం నిల్వలకు తోడు అదనంగా కావాల్సిన బియ్యం సరఫరా జరుగుతోంది. జనవరి నుంచి కొత్తకార్డుల జారీ, సభ్యుల పేర్లు చేర్పులు ప్రారంభమైనప్పటికీ జూన్ నెల తర్వాత కొత్తకార్డుల పంపిణీ జరిగింది. దీంతో కొత్త కార్డుదారులు, చేరిన సభ్యులు మూడు నెలల బియ్యాన్ని పొందలేక పోయారు. ఈ వ్యవధిలో పెరిగిన కార్డులకు అనుగుణంగా బియ్యం కోటా పెంచనున్నారు. కొత్త కార్డుల పంపిణీకి ముందు జిల్లాలోని రేషన్ దుకాణాలకు 4,352 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసేవారు. పెరిగిన లబ్ధిదారులకు అనుగుణంగా 4,693 మెట్రిక్ టన్నులు కేటాయించారు. రేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు తెలిపారు. ఆగస్టు 15తర్వాత కార్డులు పొందిన వారికి అక్టోబర్‌లో పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు.

ఎట్టకేలకు ఓసీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల




దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ

కాసిపేట: మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంటు కంపెనీ(ఓసీసీ) కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ఎట్టకేలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డెప్యూటీ లేబర్ కమిషనర్(డీసీఎల్) యాదయ్య శనివారం సాయంత్రం ప్రకటించారు. 29న ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో ఈ మేరకు కార్మిక శాఖ సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు లేఖలు పంపించడంతోపాటు సాయంత్రం 5.30గంటలకు గేట్‌మీటింగ్‌లకు యూనియన్ల వారీగా సమయం కేటాయించారు. ప్రధానంగా రెండు యూనియన్ల మధ్య పోటీ ఉండే అవకాశాలున్నాయి. ఐదు యూనియన్లు పోటీకి అర్హత సాధించడం, ఎవరూ ఉపసంహరించుకోకపోవడం వల్ల అందరికీ ఎన్నికల గుర్తులు కేటాయించారు. 23న ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, 24న తెలంగాణ ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్, 25న ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ వర్కర్స్ లోకల్ యూనియన్, 26న లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్, 27న ఓరియంట్ సిమెంట్ కార్మిక సంఘాలు గేట్‌మీటింగ్‌లు నిర్వహించుకోవడానికి సమయం కేటాయించారు. 29న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. ఎట్టకేలకు కార్మిక శాఖ నుంచి ఆదేశాలు రావడంతో కార్మికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

నేరస్తులపై గ్యాంగ్ ఫైల్స్

- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా
- అధికారులతో నేర సమీక్ష సమావేశం



మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాలక్రైం: పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై గ్యాంగ్ ఫైల్స్ ఓపెన్ చేయాలని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం కమిషనరేట్‌లో మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా పోలీసుస్టేషన్లలో పెండింగ్ కేసులు, తరచూ నమోదవుతున్న కేసులపై ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు. సీపీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో సాంకేతికతను ఉపయోగించి నేర పరిశోధన పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కేసులను త్వరగా ఛేదించి కోర్టులో సరైన ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ రవాణా, నకిలీ విత్తనాలు, దోపిడీ, గంజాయి నేరాలకు పాల్పడే వారిపై గ్యాంగ్ ఫైల్స్ ఓపెన్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు ఎగ్గడి భాస్కర్, కరుణాకర్, ఏసీపీలు ప్రకాష్, రవికుమార్, వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

భద్రత చెక్ పంపిణీ

మంచిర్యాలక్రైం: రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్‌లో పని చేసిన ఏఎస్సై ఎం.వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులకు సీపీ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం రూ.8లక్షల భద్రత చెక్‌ను అందజేశారు. వెంకటరెడ్డి భార్య శ్రీలత, కుటుంబ సభ్యులు, ఎస్‌బీ ఏసీపీ మల్లారెడ్డి, ఏవో శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

గెజిటెడ్ హెచ్‌ఎంల బాధ్యతల స్వీకరణ

మంచిర్యాలఅర్బన్: సర్కారు పాఠశాలల్లో ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. టీచర్ల పదోన్నతులపై ఉన్న స్టేను హైకోర్టు ఎత్తివేసింది. ఇందులో భాగంగా గెజిటెడ్ హెచ్‌ఎంలు(గ్రేడ్–2)గా పదోన్నతి పొందేందుకు అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులకు 27మందికి జీహెచ్‌ఎంలు(గ్రేడ్–2)గా పదోన్నతులు లభించాయి. స్థానిక సంస్థల్లో 25 ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలుండగా 27 మందికి అవకాశం లభించింది. ఇందులో జిల్లాకు చెందిన ఉపాధ్యాయులకు లోకల్‌బాడీ–11 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒక్కరికి పదోన్నతులు లభించాయి. ఇతర జిల్లాలకు చెందిన 15 మంది పదోన్నతుల ద్వారా మంచిర్యాల జిల్లాకు వచ్చారు. శుక్రవారం ఆయా పాఠశాలల్లో పదోన్నతిపై వచ్చిన పలువురు ఉపాధ్యాయులు జీహెచ్‌ఎం(గ్రేడ్–2)గా బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 22 నుంచి 26వరకు ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించే ప్రక్రియ కొనసాగనుంది.

క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

జైపూర్: మండలంలోని రసూల్‌పల్లి సమీపం లో మంచిర్యాల–చెన్నూర్ 63వ నంబర్ జాతీ య రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్ర మాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థా నికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నూర్ మండలం కిష్టంపేటకు చెందిన నస్పూరి తిరు పతి, బండారి రవి పని నిమిత్తం బైక్‌పై మంచి ర్యాలకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా రసూల్ పల్లి సమీపంలోకి వచ్చేసరికి బైక్ ప్రమాదవశా త్తు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్ర మాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా, వారిని 108లో ఆస్పత్రికి తరలించారు.

పేకాడుతున్న నలుగురి అరెస్ట్

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో గల ఓ ఇంట్లో పేకాడుతున్న నలుగురిని శుక్రవారం వన్ టౌన్ సీఐ సునీల్‌కు మార్ అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.1,960 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహ నాలు స్వాధీనం చేసుకున్నారు.

మహిళపై దాడి చేసిన వ్యక్తిపై కేసు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని రాంనగర్ కు చెందిన తస్లీమ్ బేగంపై రాజు విజయ్ బా ల్కొండే అనే వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. బాధితు రాలి కుమారుడు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొం దుతుండగా, అదే వార్డులో పక్కనున్న బెడ్‌లో నిందితుడు చికిత్స పొందుతున్నాడు. శుక్రవా రం ఉదయం 9గంటలకు తస్లీమ్ బేగం ఫోన్‌లో మాట్లాడుతుండగా అకారణంగా స్టీల్ రాడ్‌తో ఆమె తలపై దాడి చేసి పరారయ్యాడు. టూటౌ న్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలి భర్త అబ్దుల్ సాదిక్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు.

ఒకరికి మూడునెలల జైలు

లక్సెట్టిపేట: బైండోవర్ ఉల్లంఘించిన కేసులో ఒకరికి శుక్రవారం స్థానిక తహసీల్దార్ దిలీప్‌కు మార్ మూడునెలల జైలు శిక్ష విధించినట్లు ఎ క్సైజ్ సీఐ సమ్మయ్య తెలిపారు. ఆయన తెలిపి న వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన శ్రీరా ముల రాజేశం గుడుంబా తయారు చేస్తూ అ మ్ముతుండగా కేసు నమోదు చేసి ఇకముందు అమ్మవద్దని చెప్పినా వినకపోవడంతో ఇటీవల స్థానిక తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామ న్నారు. తహసీల్దార్ రూ.లక్ష జరిమానా విధిం చి నోటీస్ ఇచ్చినా చెల్లించకపోవడంతో మూడు నెలలు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అతడి ని ఆదిలాబాద్ జిల్లా జైలుకు తరలించినట్లు పే ర్కొన్నారు. ఎక్సైజ్ సిబ్బంది మౌనిక, ఇస్రప్రసా ద్, శ్రీనివాసరెడ్డి, సాగర్, శిరీష పాల్గొన్నారు.

దర్గా ఆభరణాలు చోరీ

- ఇద్దరు నిందితుల అరెస్ట్



పట్టుకున్న నిందితులు, ఆభరణాలు చూపి వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ రాజేశ్ మీనా

సారంగపూర్: మండలంలోని తాండ్ర(జి) గ్రా మానికి చెందిన అన్నుసాబ్ ఇంట్లోంచి వెండివ స్తువులు అపహరించిన కేసులో ఇద్దరికి కోర్టు రిమాండ్ విధించినట్లు ఏఎస్పీ రాజేశ్ మీనా తె లిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. తాండ్ర(జి) గ్రామానికి చెందిన అన్నుసాబ్ స్థానిక దర్గాలో పూజారిగా పనిచేసే వాడు. భక్తులు హుండీలో వెండి ఆభరణాలు సమర్పించి మొక్కు తీర్చుకునేవారు. ఈ ఆభర ణాలు హుండీనుంచి తీసి ఇనుపపెట్టెలో పెట్టి అన్నుసాబ్ తన ఇంట్లో భద్రపరిచేవాడు. ఈక్ర మంలో మూడు నెలల క్రితం అన్నుసాబ్ అనా రోగ్యంతో మృతిచెందాడు. దీంతో ఆయన కు మారుడు మహ్మద్ జమీల్ ఇటీవల పీరీల పం డుగ సందర్భంగా దర్గాలో అలంకరించడానికి వెండివస్తువులు ఉన్న పెట్టెను వెతకగా కనిపిం చలేదు. దీంతో వెంటనే సారంగపూర్ పోలీసు లకు ఫిర్యాదు చేశాడు. వివరాలు తెలుసుకున్న నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ, ఎస్సై శ్రీకాంత్ గాలిం పు చేపట్టారు. పక్కా సమాచారం మేరకు తాం డ్ర(జి) గ్రామ సమీపంలో తనిఖీ చేపట్టి మహ్మ ద్ రహీంను అదుపులోకి తీసుకుని విచారించా రు. దీంతో రహీం తానే వెండివస్తువులు ఉన్న పెట్టెను దొంగిలించినట్లు ఒప్పుకొన్నాడు. దీం తో అతడితోపాటు దొంగతనానికి ప్రోత్సహిం చి, దొంగిలించిన వస్తువులు కొనుగోలు చేసిన దిలావర్‌పూర్ మండలం కాల్వ గ్రామానికి చెం దిన నాంపల్లి వెంకటేశ్‌ను పోలీసులు అదుపు లోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఇద్దరికి రిమాండ్ విధించినట్లు ఏఎస్పీ తెలిపా రు. కేసు చాకచక్యంగా ఛేదించిన రూరల్ సీఐ కృష్ణ, ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుళ్లు ఆకా శ్, రవిని ఎస్పీ జానకీ షర్మిల అభినందించారు.

వాగులో పడి ఒకరి మృతి

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని గౌతమీనగ ర్‌కు చెందిన గొల్ల చిన్నగంగయ్య (64) ప్రమా దవశాత్తు రాళ్లవాగులో పడి మృతి చెందినట్లు ఎస్సై మజారొద్దీన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గంగయ్య కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేక ఇంట్లో నుంచి బయ టకు వెళ్లి తిరిగి వస్తుండేవాడు. ఇదే క్రమంలో ఈ నెల 21న ఉదయం 10గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వె తికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం స్థానిక గ్రీన్ సిటీ సమీపంలోని రాళ్లవాగులో అతడి మృ తదేహం కనిపించింది. ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతు డికి భార్య దేవక్క, కుమారుడు రవీందర్ ఉన్నా రు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

- ముస్తాబవుతున్న గణేశ్ ప్రతిమలు
- వివిధ సైజులు, ఆకృతుల్లో లభ్యం
- బుక్ చేసుకుంటున్న నిర్వాహకులు
- ఏళ్లుగా జీవనోపాధి పొందుతున్న వేలాదిమంది రాజస్థాన్ కళాకారులు

నిర్మల్‌టౌన్: విక్రయానికి సిద్ధంగా వినాయక ప్రతిమలు







మంచిర్యాల అర్బన్: వివిధ రూపాల్లో విగ్రహాలు

విఘ్నేశ్వరాయా.. విభిన్న రూపాయ..

మంచిర్యాలఅర్బన్/నిర్మల్‌టౌన్/భైంసా/ ఆసిఫాబాద్ అర్బన్: నవరాత్రోత్సవాలకు గణేశ్ ప్రతిమలు ఆకర్షణీయమైన రూపాల్లో ముస్తాబవు తున్నాయి. నాలుగైదు నెలల క్రితం జగిత్యాల, మ హారాష్ట్ర, రాజస్థాన్ నుంచి మంచిర్యాలకు వచ్చిన పలు కుటుంబాలవారు విగ్రహాలు తయారు చేస్తు న్నారు. జీరో సైజు నుంచి నుంచి 12అడుగుల విగ్ర హాలను సిద్ధం చేస్తున్నారు. వినాయక చవితి మరో ఐదురోజులు మాత్రమే ఉండగా గణనాథులకు తు దిమెరుగులు దిద్దుతున్నారు. మరికొందరు వ్యాపా రులు దూరప్రాంతాల నుంచి విగ్రహాలను తెప్పించి విక్రయిస్తున్నారు. ఇంకొందరు ఇతర ప్రాంతాల నుంచి కళాకారులను రప్పించి మంచిర్యాలలోనే గణనాథులను తయారు చేయిస్తున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో 35 ఏళ్లుగా రాజస్థాన్ కళాకారులు గణేశ్, దుర్గామాత తదితర విగ్రహాలను తయారు చేస్తూ విక్రయిస్తున్నారు. ప్రస్తుతం సుమారు వెయ్యి మంది వరకు కళాకారులు ఇక్కడ ఉపాధి పొందు తున్నారు. ఫీట్ నుంచి 25 ఫీట్ల దాకా, రూ.50 నుం చి రూ.2లక్షల విలువ చేసే విగ్రహాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. ఇప్పటికే 90శాతం విగ్ర హాలు అమ్ముడైనట్లు విక్రయదారులు, వ్యాపారులు చెబుతున్నారు. ఇక్కడ తయారు చేసిన విగ్రహాలను ఉమ్మడి జిల్లాతో పాటు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వారే కాకుండా మహారాష్ట్ర నుంచి కూడా వచ్చి కొనుగోలు చేసి తీసుకువెళ్తున్నారు. భైంసా పట్టణంలో 20ఏళ్లుగా రాజస్థాన్ నుంచి వస్తున్న పది కుటుంబాలవారు విగ్రహాల తయారీతో ఉపాధి పొందుతున్నారు. భైంసా మండలం మిర్జాపూర్ గ్రామంలో ఇజ్గిరి ముత్తన్న కుటుంబం 15ఏళ్లుగా విగ్రహాలు తయారు చేస్తోంది. ముత్తన్న ఇద్దరు కొ డుకులు కూడా విగ్రహాలను తయారు చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం మట్టి వినాయకులను తయారు చేసి విక్రయించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తోనూ విగ్రహా లు తయారు చేస్తున్నారు. కుభీర్‌కు చెందిన శ్యామ్ 14 ఏళ్లుగా శిల్పకళాధామంలో 3 నుంచి 12 అడు గుల ఎత్తు విగ్రహాలు తయారు చేసి రూ.3వేల నుం చి రూ.35 వేల వరకు విక్రయిస్తున్నాడు. కాగా, భైం సా పట్టణంతోపాటు ఆయా మండల కేంద్రాల్లో కుల సంఘాలు, యువజన సంఘాలు ప్రతిష్ఠించే భారీ విగ్రహాలను ఇతర పట్టణాల నుంచే తయారు చేయించి తీసుకువస్తున్నారు. కుమురంభీం ఆసి ఫాబాద్ జిల్లా కేంద్రంలో రాజస్థాన్‌కు చెందిన కళా కారులు 20 ఏళ్లుగా స్థిరపడ్డారు. కుటుంబ సభ్యుల తో కలిసి సుమారు 10 నెలలపాటు విగ్రహాల తయారీలో నిమగ్నమవుతారు. పురుషులు పీవోపీ తో విగ్రహాలు తయారు చేస్తే.. మహిళలు, పిల్లలు వాటికి రంగులద్దుతారు. సైజు, రూపాన్ని బట్టి ధర లు నిర్ణయించి విక్రయిస్తున్నారు. 3 నుంచి 15 ఫీట్ల ఎత్తు విగ్రహాలు తయారు చేసి రూ.5వేల నుంచి రూ.50 వేల వరకు విక్రయిస్తున్నట్లు వారు చెబుతు న్నారు. జిల్లా కేంద్రంలో సుమారు నాలుగైదు విగ్ర హాల తయారీ కేంద్రాలున్నాయి. ఒక్కో కేంద్రంలో 50 వరకు వివిధ ఆకృతులు, రంగుల్లో విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. కళాకారులు వారు తయారు చేసిన విగ్రహాలకు తుది మెరుగులు దిద్దు తుండగా భక్తులు ఇప్పటికే వారికి కావాల్సిన విగ్ర హాలను బుక్ చేసుకుంటున్నారు.

బవారి నుంచి వచ్చాం



భైంసా: రాజస్థాన్‌లోని బవారి నుంచి పది కుటుంబాలవాళ్లం భైం సాకు వస్తుంటాం. వినాయక చవితికి నాలుగు నెలల ముం దే ఇక్కడికి వచ్చి విగ్ర హాలు తయారు చేస్తాం. విగ్రహాల తయారీకి అవసరమయ్యే సామగ్రిని ఇక్కడే తెచ్చుకుం టాం. సంతోషీమాత ఆలయం ఎదురుగా విగ్రహాలు తయారు చేసి విక్రయిస్తుంటాం.

– శంకర్‌లాల్, రాజస్థాన్ కళాకారుడు

ఇంటి వద్దే 15 ఏళ్లుగా..



భైంసా: మా తండ్రి ఇజ్గిరి ముత్తన్నతో కలిసి 15ఏళ్లుగా వినాయకుడు, దుర్గా మాత విగ్రహాలను తయారు చేస్తున్నాం. పొలాల అమా వాస్యకు ముందు ఎద్దుల బొమ్మలు కూడా తయారు చేసి పొలాల రోజున విక్రయిస్తాం. వినాయక చవితికి వినాయక విగ్రహాలు, నవరాత్రులకు ముందు దుర్గామాత విగ్ర హాలను అమ్ముతాం.

– ఇజ్గిరి భోజన్న, మిర్జాపూర్



భైంసా: మిర్జాపూర్‌లో వినాయక విగ్రహాలు

నాలుగేళ్లుగా తయారీ ఇక్కడే..



మంచిర్యాలఅర్బన్: గతంలో విగ్రహాలను తెప్పించి విక్రయించే వాళ్లం. గిట్టుబాటు కాక పోవడంతో నాలుగేళ్లుగా ఇక్కడే తయారు చేయిం చి విక్రయిస్తున్నాం. గతే డాది కోరుట్ల, మహారాష్ట్రకు చెందిన 30 మంది కళాకారులను తీసుకువచ్చి జనవరి నుంచి ప్రతిమల తయారీ ప్రారంభించగా ప్రస్తుతం 200 విగ్రహాలు అందుబాటులో ఉన్నాయి.

– గుండా శ్రీనివాస్, మట్టి విగ్రహాల వ్యాపారి

రాజస్థాన్ నుంచి వచ్చాం



మంచిర్యాలఅర్బన్: రాజస్థాన్ నుంచి కుటుం బ సభ్యులతో మంచిర్యా లకు వచ్చి నాలుగేళ్లయిం ది. మరో ఎనిమిది మం ది కళాకారులను రప్పిం చాను. ఐదునెలల ముం దునుంచే విగ్రహాల తయారీ ప్రారంభిస్తాం. 20రకాల ప్రతిమలు తయారు చేసి తుదిమెరు గులు దిద్దుతున్నాం. అన్ని సైజులు, వివిధ ఆకృతుల్లో తయారు చేశాం.

– ప్రభురామ్, రాజస్థాన్ కళాకారుడు

విగ్రహాల తయారీతో ఉపాధి



మంచిర్యాలఅర్బన్: విగ్ర హాల తయారీతో జీవనో పాధి పొందుతున్నాం. ఒక్కో విగ్రహం తయారు చేయాలంటే ఎంతో శ్రమ ఉంటుంది. గణేశ్ నవరాత్రోత్సవాలు ముగిసిన తర్వాత ఇంట్లో వినియోగించే షోకేజ్ బొమ్మలతో పాటు చిన్నపాటి శివపార్వతులు, కృష్ణుడు, దేశనాయకుల ప్రతిమలు తయారు చేసి విక్రయిస్తాం.

– ముఖేశ్, కళాకారుడు



భైంసా: సంతోషీమాత ఆలయంలో విగ్రహాలు

30 ఏళ్లుగా ఇదే వృత్తి



నిర్మల్‌టౌన్: రాజస్థాన్ నుంచి వచ్చి 30 ఏళ్ల గా నిర్మల్ పట్టణంలో వినాయక విగ్రహాలు తయారు చేసి విక్రయి స్తున్నాం. సుమారు వెయ్యి విగ్రహాలు తయారు చేశాం. మా దగ్గర ఒక్క ఫీట్ నుం చి 11 ఫీట్ల ఎత్తు వినాయక విగ్రహాలు దొరు కుతాయి. వీటి ధర రూ.100 నుంచి రూ.40 వేల వరకు పలుకుతుంది.

– అశోక్, రాజస్థాన్ కళాకారుడు

చిన్నప్పటి నుంచే రంగులద్దే పని



నిర్మల్‌టౌన్: రాజస్థాన్ నుంచి కుటుంబంతో వచ్చిన నేను చిన్న ప్పటి నుంచే వినాయక విగ్రహాలకు రంగుల ద్దుతాను. వివిధ రకాల విగ్రహాలు తయారు చేసుకుంటూ నిర్మల్‌లోనే జీవిస్తున్నాం. పం డుగలు, వివాహాలకే రాజస్థాన్‌కు వెళ్లి వస్తాం. వినాయక విగ్రహాలకు అద్భుతమైన రంగులద్ది అందంగా ముస్తాబు చేస్తా.

– సుఖియా, రాజస్థాన్ కళాకారిణి

ఏటా వచ్చి వెళ్తా..



నిర్మల్‌టౌన్: నేను ప్రత్యేకంగా వినాయక విగ్రహాలను సాంచలో పెట్టి తయారు చేస్తుం టాను. తొమ్మిదేళ్ల నుం చి ఈ వృత్తిలోనే ఉన్నాను. ఇప్పటివరకు వేల సంఖ్యలో విగ్రహాలు తయారు చేశాను. ఒక్క ఫీట్ నుంచి 12 ఫీట్ల ఎత్తు విగ్రహాలు తయారు చేశాను. విగ్రహాల తయారీకి ఏటా రాజస్థాన్ నుంచి వచ్చి వెళ్తా.

– సోహన్, రాజస్థాన్ కళాకారుడు

ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్

- రూ.5వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ శ్రీనివాస్‌రెడ్డి
- గిఫ్ట్ డీడ్ చేసేందుకు డిమాండ్
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు



ఏసీబీకి పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రెడ్డి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ సబ్ రిజిస్ట్రార్ కా ర్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్–2 గా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి ఏసీబీకి చిక్కా డు. ఓ ఇంటి స్థలాన్ని గిఫ్ట్ డీడ్‌గా రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం డిమాండ్ చేశారు. దీం తో బాధితుడు ఇటీవల ఏసీబీ అధికారులను ఆశ్ర యించాడు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో బాధితుడి నుంచి రూ.5వేలు లంచం తీసుకుంటుండగా డీఎస్పీ మధు ఆధ్వర్యంలో ఏసీ బీ అధికారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిని కరీంనగర్‌లోని ఏసీబీ కోర్టుకు తరలించనున్నట్లు వారు పేర్కొన్నారు. కాగా, ఈ సబ్ రిజిస్ట్రార్ ఏసీబీ కి చిక్కడం ఇది కొత్తేమీ కాదు. 2016లో మంచిర్యా లలో పనిచేసే సమయంలోనూ ఇలాగే లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. అయినా తీరు మార్చుకోలేదు. మరోసారి లంచం తీసుకుంటుండగా పట్టుబడి జైలుపాలయ్యారు. బేల మండలంలోని సిర్సన్న గ్రామానికి చెందిన మన్సూర్ ఖాన్ పటాన్ తన భార్య గౌసియా బేగం పేరిట ఉన్న ఇంటి స్థలాన్ని తన పేరిట గిఫ్ట్‌డీడ్‌గా రిజిస్ట్రేషన్ చేయిం చేందుకోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సంప్రదిం చాడు. ఈ నెల 19న డాక్యు మెంట్ రైటర్ ముదసిర్‌షాతో పత్రాలు తయారు చేయించాడు. ఆ తర్వాత గిఫ్ట్‌డీడ్ కోసం జాయింట్ రిజిస్ట్రార్ శ్రీనివాసరెడ్డి వద్దకు వెళ్లగా అతడు పత్రా లు పరిశీలించి రూ.5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్ర యించాడు. శుక్రవారం కెమికల్ పూసిన నగదును ఇస్తుండగా సబ్ రిజిస్ట్రార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు కున్నారు. కాగా, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికా రులు, ఉద్యోగులు సేవల కోసం డబ్బులు డిమాం డ్ చేస్తే 1064 నంబర్‌కు సమాచారమివ్వాలని ఏసీబీ అధికారులు సూచించారు.

నేటి నుంచి క్రీడా సంబురం

- గోలేటిలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు
- పోటీలకు 240 మంది క్రీడాకారులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న బెల్లంపల్లి జీఎం విజయభాస్కర్‌రెడ్డి

రెబ్బెన: మండలంలోని గోలేటి టౌన్‌షిప్‌లో శనివా రం నుంచి ఆదివారం వరకు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించ నున్నారు. జిల్లా బాల్ బాల్‌బ్యాడ్మింటన్ అసోసియే షన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఇందుకు ముస్తాబైంది. వీక్షకుల కోసం టెంట్లు వేశారు. మైదానం చుట్టూ రంగురంగుల జెండాలు పాతి అందంగా ముస్తాబు చేశారు. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్నారు.

240 మంది క్రీడాకారుల రాక

జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్, షార్ప్‌స్టార్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 71వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్స్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు రాష్ట్ర వ్యా ప్తంగా 240 మంది క్రీడాకారులు హాజరు కానున్నా రు. హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మహ బూబ్‌నగర్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం, వరం గల్, నిజామాబాద్, మెదక్ జిల్లాల నుంచి పురు షుల జట్లు, మెదక్ మినహా మిగతా జిల్లాల నుంచి మహిళల జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయి. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తారు. ఇందుకు సుమారు 10 మంది రెఫరీలు, 50 మంది రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ సభ్యులు బాధ్యతలు నిర్వహి స్తున్నారు. క్రీడాకారులకు అసోసియేషన్ ఆధ్వర్యం లో ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించారు. మహిళా క్రీడాకారుల కోసం సింగరేణి ఉన్నత పాఠ శాల, పురుష క్రీడాకారుల వసతి కోసం ఎస్‌సీ టైపు, సీ2 టైపు క్వార్టర్లు, రెఫరీల కోసం సీఈఆర్ క్లబ్‌ను కేటాయించారు. ఇప్పటికే ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల క్రీడాకారులు తరలిరాగా రాత్రి వరకు మిగతా జిల్లాల క్రీడాకారులు వస్తారని నిర్వాహకులు తెలిపారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, గడ్డం వినో ద్, పాల్వాయి హరీశ్‌బాబుతో పాటు బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి, బాల్ బ్యాడ్మిం టన్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరు కానున్నారు. ముగింపు కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ హాజరవుతారు. ఏర్పాట్లను శుక్ర వారం సాయంత్రం ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డి పరిశీలించారు. క్రీడాకారులు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

ఇదే మొదటిసారి



ఈ ఏరియాకు రావడం ఇదే మొదటిసారి. ఇక్కడ పోటీలు అనగానే ముందు గా భయం అనిపించింది. కానీ.. ఇక్కడికి వచ్చి చూశాక చాలా బాగుంది. నేను హైదరాబాద్ మహిళల జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న. పోటీల్లో ప్లేస్ సాధిస్తామనే నమ్మకముంది.

– చిన్నమ్మ, హైదరాబాద్ మహిళల జట్టు కెప్టెన్

ఛాంపియన్‌షిప్ సాధిస్తాం



పోటీల్లో ఛాంపియన్‌షిప్ సాధిస్తామనే నమ్మకముం ది. ఇప్పటివరకు ఒకసారి సీనియర్ నేషనల్స్, ఐదు సార్లు స్టేట్‌మీట్‌లు ఆడాను. సోషల్ వెల్ఫేర్ రెసిడె న్షియల్ పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్న. కరీంనగర్ మహిళల జట్టుకు కెప్టెన్‌గా వ్యవహ రిస్తున్న.

– శారద, కరీంనగర్ మహిళల జట్టు కెప్టెన్

వసతులు బాగున్నాయి



నేను ఖమ్మం పురుషుల జట్టులో ఆడేందుకు వచ్చాను. తొమ్మిదిసార్లు నేషనల్స్, 20సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొ న్నారు. జూనియర్స్, సీనియర్స్ నేషనల్స్‌లో మూడో స్థానం, సౌత్ జోన్‌లో రెండోస్థానంలో నిలిచాను. ఈసారి ప్లేస్ సాధిస్తామనే నమ్మకముంది.

– గోపి, ఖమ్మం జట్టు క్రీడాకారుడు

ఏర్పాట్లు పూర్తి చేశాం



పోటీల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశాం. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి 240 మం ది క్రీడాకారులు రాబోతున్నారు. వారికి అన్ని వసతులు కల్పిస్తు న్నాం. బెల్లంపల్లి ఏరియా సింగ రేణి యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటుతో పోటీలను సక్సెస్ చేస్తాం.

– తిరుపతి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై ప్రవీణ్

ఉట్నూర్‌రూరల్: మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్నాడు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముసల్‌పాడ్ గ్రామానికి చెందిన వెడ్మ గణేశ్ (33)కు ఆరేళ్ల క్రితం శ్రీదేవితో వివాహమైంది. వీరు వ్యవసాయం చేసు కుంటూ జీవనం సాగిస్తున్నారు. శ్రీదేవి రాఖీ పండు గ సందర్భంగా ఈనెల 20న తుమ్మగూడ గ్రామాని కి వెళ్లింది. కాగా, ఇంట్లో ఎవరూ లేని సమయంలో గణేశ్ మద్యం తాగిన మైకంలో పురుగుల మందు తాగాడు. భార్య శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా గణేశ్ కిందపడిపోయి అపస్మారక స్థితిలో ఉన్నాడు. గమనించిన ఆమె తన భర్తను చుట్టుపక్క ల వారి సాయంతో ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా గణేశ్ చికిత్స పొందుతూ మృతి చెం దినట్లు ఎస్సై పేర్కొన్నారు. శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువతిని వేధించిన ఒకరి అరెస్ట్



నిందితుడి అరెస్ట్ చూపి వివరాలు వెల్లడిస్తున్న సీఐ శశిధర్‌రెడ్డి

మందమర్రిరూరల్: ఆన్‌లైన్‌లో నకిలీ మెయిల్ క్రియే ట్ చేసి మందమర్రికి చెందిన యువతికి అసభ్యకర మెయిల్స్ పంపించే వ్యక్తిని గుర్తించి అరెస్ట్ చేసినట్లు సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సర్కిల్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై రాజశేఖర్ తో కలిసి వివరాలు వెల్లడించారు. మందమర్రి పట్ట ణానికి చెందిన యువతి వర్క్ ఫ్రం హోం చేసుకుం టోంటుంది. గత మార్చి నుంచి ఒక వ్యక్తి నకిలీ ఈ మెయిల్ ఐడీ ద్వారా ఆమె స్నేహితులను ట్యాగ్ చే స్తూ పదేపదే అశ్లీల, అభ్యంతరకర సందేశాలు పం పిస్తూ వేధించాడు. సదరు యువతి గత జూన్ 7న ఆ వ్యక్తిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఐటీ చట్టం కింద కేసు నమోదు చేసి ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టామని సీఐ తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నకిలీ మెయిల్ ఐడీ మూలాలను గుర్తించగా ఆ వ్యక్తి ని హైదరాబాద్‌కు చెందిన నెల్లి నిఖిల్‌బాబుగా నిర్ధా రించామని పేర్కొన్నారు. ఈ మేరకు అతడిని హైద రాబాద్‌లో అరెస్ట్ చేసి మందమర్రి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. గతంలో సదరు యువతి నిఖిల్‌తో సహోద్యోగి కాగా అతడు ప్రేమిస్తున్నానని చెప్పగా తిరస్కరించింది. దీంతో సదరు యువతిపై పగ పెంచుకుని వేధించినట్లు నిఖిల్ అంగీకరిం చాడు. దీంతో అతడి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసు కుని కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

ఒకరి రిమాండ్

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని శాం తినగర్‌కు చెందిన నిందితుడు రాహుల్‌ను శుక్రవా రం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివ రాల ప్రకారం.. నకిలీ పత్రాలు, స్టాంపులు తయారీ లో నిందితుడిగా ఉన్న రాహుల్ కొద్దిరోజులుగా ప రారీలో ఉన్నాడు. నిందితుడిని ఇంటి వద్ద పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

పెట్రోల్ బంక్‌లో అగ్నిప్రమాదం

ఆసిఫాబాద్‌అర్బన్: మండలంలోని ఆదిలాబా ద్ ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న ఇండియన్ ఆయిల్ పె ట్రోల్ బంక్‌లో శుక్రవారం అగ్ని ప్రమాదం చో టు చేసుకుంది. బంక్‌లోని కార్యాలయంలో షా ర్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించగా స్టేషన్ ఫైర్ అధికారి కార్తీక్ ఆధ్వర్యంలో సిబ్బం ది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఫర్నిచర్, ఇతర యంత్రాలు, కంప్యూటర్, రికా ర్డులు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. డీవోపీ రాజే శ్, ఏఎల్ఎఫ్ శరత్, ఎఫ్ఎం శ్రీకాంత్, సంతోష్, ఇమ్రాన్, రాము, తులసీదాస్ పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

కౌటాల: మండలంలోని వైగాం గ్రామానికి చెం దిన హుడ్కుడె అశ్విన (20) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందింది. వివ రాలు.. అశ్విన ఈ నెల 17న రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది. గమనించిన కు టుంబీకులు ఆమెను మంచిర్యాలకు తరలించ గా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉ దయం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలి పారు. యువతి మృతికి గల కారణాలు తెలియ రాలేదు. కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. వివరాల కోసం ఎస్సై విజ య్‌ను సంప్రదించగా.. విచారణ చేస్తున్నామని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.

బెట్టింగ్ బుకీ అరెస్ట్

- భైంసా మీ సేవ కేంద్రంగా రాకెట్
- చెక్ పెట్టిన నిర్మల్ పోలీసులు
- రూ.కోటిన్నర విలువైన ఆస్తుల స్వాధీనం



స్వాధీనం చేసుకున్న నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి దస్తావేజులు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ జానకీషర్మిల

నిర్మల్ టౌన్: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఏడా ది కాలంగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ రాకెట్‌కు పోలీసులు చెక్ పెట్టారు. కార్యకలాపాలు జోరుగా నడిపిన సయ్యద్ అజమ్‌ను అరెస్ట్ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ జానకీషర్మిల శుక్ర వారం వివరాలు వెల్లడించారు. భైంసాకు చెందిన సయ్యద్ అజమ్ మీసేవా సర్వీస్ సెంటర్ నిర్వహి స్తూనే ALLPANNELCOM ద్వారా బెట్టింగ్ కార్యక లాపాలు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో సయ్యద్ అజమ్ కొందరి బ్యాంక్ ఖాతాలు, ఇంటర్నెట్ బ్యాం కింగ్ యాక్సెస్‌ను సేకరించి, వాటి ద్వారా బెట్టింగ్ లావాదేవీలను నిర్వహించాడు. ఈ ఖాతాదారులకు నెలవారీగా నామమాత్రపు మొత్తం చెల్లించి, వారి ఖాతాలను దుర్వినియోగం చేశాడు. బెట్టింగ్ ద్వారా సేకరించిన డబ్బును ఈ ఖాతాల్లో జమ చేసి, నకిలీ ఆదాయపు పన్ను ధ్రువీకరణ పత్రాలను సృష్టిం చాడు. ఈ ప్రక్రియలో కొందరు లక్షలాది రూపాయ లు నష్టపోయారు. దీంతో వారిని బెట్టింగ్ కోసం డబ్బు చెల్లించిన వారిని బెదిరించి మోసం చేశాడు.

పోలీసుల దాడి..

బాధితుల ఫిర్యాదుల ఆధారంగా ఎస్పీ జానకీషర్మి ల ఆదేశాలతో భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్ నే తృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. ఈ బృం దం, సీఐ గోపీనాథ్ ఆధ్వర్యంలో, గురువారం రాత్రి భైంసా ఓవైసీ నగర్‌లోని అజమ్ నివాసంపై దాడి చేసి అతడిని అదుపులోకి తీసుకుంది. అజమ్ నుం చి రూ.16.3 లక్షల నగదు, 384.38 గ్రాముల బం గారు ఆభరణాలు, 55 గ్రాముల బంగారు బిస్కెట్ బిల్లలు, 21 ఆస్తి దస్తావేజులు, మూడు మొబైల్ ఫోన్లు, రూ.లక్ష విలువైన రోల్డ్ గోల్డ్ వస్తువులు, ఎనిమిది ఏటీఎం కార్డులు, బాధితుల పాన్, ఆధార్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అజమ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇప్పటికే భైంసాకు చెందిన ఇర్ఫాన్, నిర్మల్‌కు చెందిన శివ చారి, రెహమాన్, నరేశ్, ప్రణయ్, కళ్యాణ్, మణికం ఠ, వెంకటేశ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు ను సమర్థవంతంగా ఛేదించిన ఏఎస్పీ అవినాష్, సీఐ గోపీనాథ్, కానిస్టేబుళ్లు జయవంత్‌రావ్, ప్ర మోద్, మాణిక్ రావ్, బాలాజీ, క్రాంతిని ఎస్పీ జానకీ షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.